

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం మోహన్‌రావు

ప్రజాశక్తి-కోవూరు :మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సోమవారం మహిళలకు రెండు రోజులు క్లాసుల్లో భాగంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్ రావు పాల్గొని బోధించారు. మహిళలు ఆర్థికంగా గాను, సామాజికంగా గాను, ఉపాధి, వైద్యం, విద్యలోనూ ఎదుర్కొంటున్న సమస్యలపై వాటిని అధిగమించేందుకు ముందుకు రావాలన్నారు. ఇప్పటి పరిస్థితుల్లో మహిళలపై మూఢ నమ్మకాలు, మనువాదం, మతం, ఇలా మహిళలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉన్న ప్రభావం అధికంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివకుమారి, ఎస్‌కె. మస్తాన్‌బీ, నాయకులు ఎం.ప్రమీల, ఏ.అరుణమ్మ, ఎస్‌కె షంషాద్, ఎస్.వరలక్ష్మి, జి.శ్యామలమ్మ, కె.పద్మ, ఎన్.వి సుబ్బమ్మ, జిల్లా ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

'ఆదాల' రూటు మార్చుతున్నారా..!

రాజకీయాల్లో విలువు ఉండడం లేదు. ఏ నేత ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియడం లేదు. గత ఎన్నికల్లో టిడిపికి భారీ షాక్ ఇచ్చి క్షణాల్లో వైసిపి కండువా కప్పుకున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి అక్కడే ఈ మూడన్నరేళ్లుచేసేందేమీ లేదని ప్రచారం ఉంది. ఎంఎల్‌ఎలు ఎవరూ ఆయనను నియోజకవర్గాల్లోకి రానివ్వలేదు. టిడిపిలో ఉన్నప్పుడు ఎంఎల్‌ఎ, మంత్రిగా ఎందో గుర్తింపు తెచ్చుకున్న ఆయన వైసిపిలో చేరాక కనిపించకుండా పోయారు. అప్పుడప్పుడూ నెల్లూరు చుట్టం చూపుగా వచ్చి, వెళుతున్నారు. 2024 ఎన్నికల్లో ఆదాల రాజకీయ ప్రస్థానంపై అనేక ప్రచారాలు సాగుతున్నాయి. టిడిపిలో చేరుతారని కొందరు ప్రచారం చేస్తున్నారు. ఇందులో ఏ మాత్రమూ వాస్తవం లేదని తెలుస్తోంది. వైసిపి నుంచి నెల్లూరు నగరం, కావలి ఎంఎల్‌ఎగా లేదా రాజ్యసభకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన సన్నిహితుల ద్వార తెలుస్తోంది. ఏం జరుగుతుందో చూడాలి.

- కావలి, నెల్లూరు టికెట్‌పై కన్ను
- వైసిపిలోనే కొనసాగాలనే ఆలోచన
- నెల్లూరు ఎంపిగా చేసిందేమీ లేదు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజకీయాల్లో విలువులు పూర్తిగా లేవని చెప్పడానికి ఉదాహరణ నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి. తమ రాజకీయ భవిష్యత్తు కోసం అటు, ఇటు మారడం సహజం. గత ఎన్నికల్లో టిడిపి ఎంపి అభ్యర్థిగా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ప్రకటించారు. రామూర్తినగర్‌లోని ఆయన ఆఫీసులో చంద్రబాబు నాయుడు, టిడిపి జెండాలతో కళకళలాడించి, విజయం తనదేనని చెప్పారు. కనుపర్తిపాడులో ప్రచారం నిర్వహిస్తుండగా, ఎవరూ ఊహించకుండా కనిపించకుండా వెళ్లిన ఆయన తిరుపతి నుంచి విమానంలో హైదరాబాద్ లోటస్‌పాంట్‌లో జగన్ సమక్షంలో వైసిపి కండువ కప్పుకున్నారు. టిడిపికి ఇది పెద్దషాక్, టిడిపికే కాదు. రాజకీయ పండితులు, రాజకీయాలను పరిశీలిస్తున్న వ్యక్తులకు ఇది విస్మయానికి గురిచేసింది. రాజకీయాల్లో ఇలాంటి వ్యక్తులుంటారా అని అందరూ ఆశ్చర్యపోయారు. ప్రజలు ఇలాంటి పట్టించుకోరు. నేతలను మించిన ఓటర్లు ఉన్నారు. గత ఎన్నికల్లో నెల్లూరు ఎంపిగా వైసిపి తరపున ఆదాల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించారు.. ఎంపిగా గెలిచినా ఆయనకు ఒక నియోజకవర్గం లేకుండా పోయింది. పది మంది ఎంఎల్‌ఎల్లో ఒక్కరు ఆయనను తన నియోజకవర్గానికి ఆహ్వానించిన పరిస్థితి లేదు. ఒక్క నెల్లూరు ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్‌యాదవ్ మాత్రం అప్పుడప్పుడూ కొన్ని కార్యక్రమాలకు ఆహ్వానించారు. ఎంపిగా జిల్లాకు పెద్దగా చేసింది

ఆదాల ప్రభాకర్‌రెడ్డి - నెల్లూరు ఎంపి

ఏమీ లేదు. పార్లమెంట్‌లో జిల్లా సమస్యలు ఏ రోజు ప్రస్తావించలేదు. అంతా జాతీయ సమస్యలే. అడవుల పరిరక్షణ ఎలా ఉంది. ? దేశంలో ఎన్ని పులులు ఉన్నాయి ? సముద్రాన్ని ఎలా పరిరక్షిస్తున్నారు ? ఇలాంటి జాతీయ సమస్యలపై ప్రశ్నలు వేయడం తప్ప జిల్లాకు సంబంధించి ఒక్క పని చేయలేకపోయారు. వైసిపిలో ఆయనకు సరైన గుర్తింపు లేదనే విమర్శలున్నాయి. కేవలం తన నియోజకవర్గంలో తమ గ్రూపును పరిరక్షించుకోవడం తప్ప, మరో పనిచేయలేదనే ఆపార్టీ నేతలంటున్నారు. అందరూ ఎంఎల్‌ఎలకు ఇచ్చినట్లు ప్రభుత్వం ఇచ్చే ఒక్క రాయితీ ఆయనకు అందలేదు.

ఇలాంటి పరిస్థితుల్లో రానున్న ఎన్నికల్లో ఆయన పార్టీ మారుతారనే ప్రచారం సాగుతోంది. ఇటీవల ఒక ఫొటో హల్‌చల్ చేస్తుంది. ఇటీవల ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంఎల్‌ఎ ఆనం రామ నారాయణరెడ్డి, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి కలిసి మాట్లాడుకున్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని తెలుస్తోంది. కొందరు టిడిపిలోకి ఆదాల వస్తున్నారని ప్రచారం చేశారు. ఒక వేళ ఆదాల వచ్చినా టిడిపిలో అనేక మంది నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గతంలో ఆయన పార్టీకి చేసిన దోహ్రం కారణంగా పార్టీలోకి వద్దని చెబుతున్నారు. అసలు ఆదాల వైసిపిని వీడే పరిస్థితి లేదని తెలుస్తోంది.

'ఆదాల' రూటు మార్చుతారా..?

ఆదాల ప్రభాకర్‌రెడ్డి వైసిపిలోనే కొనసాగుతారని తెలుస్తోంది. వయస్సు పై బడడంతో పార్టీ మారడం కంటే ఉన్న పార్టీలోనే కొనసాగితే బాగుంటుందని ఆయన అనుచరులు ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. వైసిపి నుంచి వచ్చే ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కావలి, నెల్లూరు సిటి నుంచి కొత్త అభ్యర్థులు వస్తారని ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో కావలి, నెల్లూరు సిటి నియోజకవర్గం నుంచి ఎంఎల్‌ఎగా పోటీ చేయడానికి అవకాశం ఇస్తే చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. పార్టీ ఒకవేళ ఎంఎల్‌ఎగా అవకాశం ఇవ్వకపోతే అన్ని నియోజకకవర్గాల్లో అభ్యర్థుల విజయానికి పనిచేసి, రాజ్యసభ సీటు కోసం ప్రయత్నాలు చేస్తారని ప్రచారం సాగుతోంది. నెల్లూరు ఎంపిగా అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉంటారని తెలుస్తోంది. ఆయనకు ఇష్టం లేకపోయినా ముఖ్యమంత్రి ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి పోటీచేస్తే అన్ని నియోజ కవర్గాల్లో మంచి ప్రభావం ఉంటు ందని వైసిపి అధిష్టానం భావిస్తోన్నట్లు తెలుస్తోంది. రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే. ఆదాల ప్రభాకర్‌రెడ్డి విషయంలో ఏదైనా సాధ్యమే ఏం జరుగుతుందో చూడాలి.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

25 నుంచి ప్రారంభమయ్యే 'సమరయాత్ర'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్: ఐదుకోట్ల ఆంధ్రులను మోసం చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక హోదా విభజన హామీల అమలు కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని విద్యార్థి, యువజన సంఘాలు పిలుపునిచ్చాయి. సోమవారం స్థానిక బాలాజీ నగర్ ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో విద్యార్థి, యువజన సంఘాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పి, శ్రీనివాసులు, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి సునీల్, ఎఐవైఎఫ్ మున్న, పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి యు, సత్తి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి అన్ని విధాలుగా అన్యాయం చేసిన బిజెపికి వ్యతిరేకంగా రాష్ట్ర హక్కుల కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ లేదు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు లేదు, విశాఖ రైల్వే జోన్ ఊసేలేదు, అమరావతి రాజధానికి నిధులు లేదు, 11 రకాల విద్యాసంస్థలకు నిధులు ఇవ్వకుండా, రామాయపట్టణం పోర్టు లేదు, మంగళగిరి ఎయిమ్స్ పూర్తి చేయలేదు, ఇప్పటి వరకు సగం రెవెన్యూ లోటు తీర్చలేదు, ఇలా రాష్ట్రానికి అన్ని విధాలా అన్యాయం చేసిన కేంద్ర బిజెపికి తగినబుద్ధి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోడీ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తూ రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఐదు కోట్ల ఆంధ్రులు కావాలో మోడీ కావాలో జగన్మోహన్ రెడ్డి తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పోలీసులు తీరు తీవ్ర అభ్యంతరకరం ఉందన్నారు. కనీస ప్రజాస్వామ్య హక్కులను భంగం కలిగించే విధంగా ఉన్నాయని తెలిపారు. బస్సు యాత్రను అడుగడుగునా ఆటంకాలు సష్టిస్తూ భయానక వాతావరణాన్ని కల్పిస్తున్నారన్నారు. కోర్టులు జోక్యం చేసుకుంటే గానీ బస్సు యాత్రకు అనుమతి ఇవ్వాలని పరిస్థితి నెలకొందన్నారు. ఈ సమరయాత్రకు అన్ని రాజకీయ పార్టీలు కలసి రావాలని పిలుపునిచ్చారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ఎం,శ్రీహర్ష, ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్యదర్శి వి.నరేంద్ర, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు షారుక్, శ్రీనివాసులు, సర్దార్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :మున్సిపల్ కార్మికుల కు ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలి, క్లాప్ వెహికల్స్ డ్రైవర్స్‌కి నాలుగు నెలల బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆర్‌డిఒకు స్పందనలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచల నర్సయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ ముఖ హాజరు స్మార్ట్ ఫోన్లో యాప్ డౌన్లోడ్ చేసుకొని హాజరు వేసు కోవాలని చెప్పారన్నారు. మున్సిపల్ కార్మికులు గా పని చేస్తున్న వారిలో అత్యధికులు నిరక్షరాస్యులు, స్మార్ట్ ఫోన్ వాడే విధానం తెలియనటువంటి వారు ఉన్నారన్నారు. ఓవైపు వార్డు సెక్రటరీలు రోజు మాస్టర్ల పాయింట్ దగ్గర ముఖ హాజరు తీసుకుం టున్నారు. అలా కాకుండా మున్సిపల్ కార్మికులే వారి సొంత స్మార్ట్ ఫోన్లు కొని వాటి ద్వారా అప్లోడ్ చేయాలని చెప్పడం మరి దారుణమన్నారు. కనీసం స్మార్ట్ ఫోన్ ని ఉపయోగించే విధానం కూడా ఎక్కువ మంది మున్సిపల్ కార్మికులకు తెలియదన్నారు. మున్సిపల్ కార్మికులకు ఫేస్ ఆధారిత హాజరుని పాత పద్ధతిలోనే కొనసాగించాలని, కార్మికులే ముఖ హాజరు వేసుకునే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి క్లాప్ వెహికల్ డ్రైవర్ సమస్యలను పరిష్కరించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, అధ్యక్షులు కొండా ప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దేశ మూర్తి, అశోక్, సుజాతమ్మ, వజ్రమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్: ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన స్పందనలో కలెక్టర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్నా ఇంటర్మీడి యెట్ విద్యార్థులకి పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించలేదని తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరిలో జరగను న్నాయని పేర్కొన్నారు. పబ్లిక్ ఎగ్జామ్స్ మార్చ్

జరగబోతున్నాయని తెలిపారు. విద్యార్థులకి పాఠ్య పుస్తకాలు లేనందున విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కాలేకపోతున్నారని తెలిపారు.ఈ విషయం కొన్ని మండలాలలో సంబంధిత అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి స్పందన లేదన్నారు. దీంతో నెల్లూరు సిటీ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు శ్రీ హర్ష, సిటీ సెక్రటరీ నరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్: మాదకద్రవ్యాల వినియోగం ద్వారా ప్రధానంగా యువత చెడు మార్గం పట్టి తమ ప్రాణాలకు ముప్పు తెచ్చుకుంటున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ బాలకష్ణ పేర్కొన్నారు. సోమవారం ముత్తుకూరు మండలం, బ్రహ్మదేవి నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కాలంలో భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాల్సిన యువత చెడు స్నేహాల కారణంగా మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై విద్యార్థులు అవగాహన ద్వారా యువతలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి సంస్కారంవంతులుగా ఎదిగి ఉన్నత స్థితికి వచ్చి తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలు కాపాడాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

'కృష్ణ చైతన్య'లో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్ :నగరం లోని కష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, అలస్టమ్ మేజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ వారు కలసి సోమవారం కాకుటూర్‌లోని కష్ణ చైతన్య కాలేజీ లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ డాక్టర్ ఆర్.వి కష్ణ రెడ్డి, పి.చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారం భించారు. వారు మాట్లాడుతూ సుమారు 20 కంపెనీలు జాబ్ మేళ లో పాల్గొన్నాయన్నారు. అందుకు 1031 విద్యార్థులు పాల్గొనగా 320 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు.కొన్ని ఐటి రిలేటెడ్ కంపెనీలు మొదటి రెండు రౌండ్స్ పూర్తి చేసి మిగిలిన చివరి రౌండ్ రెండు రోజులలో విడుదల చేస్తామని చెప్పారు. ఎంపికైన ప్రతి విద్యార్థి వారికీ కేటాయించిన కంపెనీలో త్వరగా వెళ్లి జాయిన్ కావాలని కోరారు ఈ ప్రాంగణ ఎంపికలలో ఇంతమంది ఉద్యోగాలు పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. పీజీ ప్రిన్సిపల్స్ డాక్టర్ యు. మల్లికార్జునయ్య, శ్రీమతి టి.జ్యోతి, ప్లేసెమెంట్ ఆఫీసర్ డి.భానుచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

హమాలీ వర్కర్ వెంకటేశ్వర్లు మృతి

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్ :సిపిఎం సీనియర్ నాయకులు ఆత్మకూరు బస్టాండ్ హమాలీ వర్కర్స్ నాయకులు సిరిమల్లె చిన్న వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతిచెందారు. వారి మతదేహానికి సిపిఎం ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు. భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య, సిపిఎం నెల్లూరు రూరల్ కమిటీ సభ్యులు జమ్మల తిరుపాలు, సీనియర్ నాయకులు, సిరిమల్లె కోటేశ్వరరావు తదితరులున్నారు.

చిన్న వెంకటేశ్వర్లు భౌతిక కాయానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఎన్‌సిసి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా స్థానిక కెవిఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నగర ట్రాఫిక్ డి.ఆర్.ఐ. వి.రమణారెడ్డి, ఎస్.ఐ. వై.రంగనాథ్ గౌడ్, ఆర్‌టిఒ కె.మురళీ కష్ణ పాల్గొని మాట్లాడారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్ :గిరిజనుల హక్కులు,చట్టాలు, ప్రభుత్వపథకాలపై అవగాహన సదస్సు ఎపి యానాదుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ ఆదివారం గిరిజన భవన్లో జరగబోతుందని ఆ సంఘం నాయకులు తెలిపారు. గిరిజనుల హక్కులు చట్టాలు, ప్రభుత్వ పథకాల అవగాహన సదస్సుకు హాజరుకావాలని మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసంలో ఆ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిఎల్.శేఖర్ కమిటీ వారి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.మంత్రి జిల్లాలో ఉంటే కచ్చితంగా హాజరవుతానని హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకుల్ల.సుబ్రహ్మణ్యం, జిల్లా యువజన విభాగం కన్వీనర్ బ్రహ్మయ్య, మహిళా నాయకురాలు ఏకుల్ల లక్ష్మీ, సాయి, రాంబాబు, వెంకయ్య పాల్గొన్నారు.

ఆట వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర వారి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అల్లం ఉదయ్ శంకర్, డిస్టిక్ యూత్ ఆఫీసర్ ఏ మహేంద్ర రెడ్డి, స్కూల్ హెడ్మాస్టర్ భాస్కర్ రావులు పాల్గొన్నారు. తొలుత నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తరువాత పిల్లలకు ఆట వస్తువులు అందజేశారు.డిస్టిక్ యూత్ ఆఫీసర్ ఏ.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సేవాభావాన్ని దేశభక్తిని కలిగి ఉండాలన్నారు.

భూ సమస్య పరిష్కరించలేదని రైతు ఆత్మహత్యాయత్నం

ఆత్మహత్యయత్నానికి యత్నిస్తున్న వ్యక్తిని వారిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రభుత్వం తనకు ఇచ్చిన భూమిని అధికార పార్టీకి చెందిన నాయకులు ఆక్రమించుకున్నారని తమకు న్యాయం జరగడంలేదని నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలానికి చెందిన మహబూబ్ బాషా అనే రైతు తహశీల్దార్ కార్యాలయం వద్ద పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే పక్కనే ఉన్నవారు అడ్డుకొని పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి రైతును స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు.2003లో సిజె ఎఫ్ఎస్‌కు సంబంధించిన ఏడున్నర ఎకరా భూములు పంపిణీ చేశారు. వాటిలో జామాయిల్ మొక్కలు నాటామని రైతు చెప్పాడు. ఇటీవల తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ అడంగళ్ చూడగా కబ్జాదారులు పేరిట తమ భూములు నమోద య్యాయన్నారు. తర్వాత అధికార పార్టీ నాయకులకు రిజిస్ట్రేషన్ చేశారన్నారు. భూముల విషయమై పలు మార్లు తహశీల్దార్‌కు సమస్యను వివరించినా పట్టించు కోవడంలేదని రైతు వాపోయాడు. పలుమార్లు స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు, ఆర్‌డిఒకు అర్జీలిచ్చాడు. జిల్లా అధికారులు పరిష్కరించాలని సూచించినా, మా సమస్య పరిష్కరించాలని కోరగా ఒత్తిడి ఉందంటూ తహశీల్దార్ సమాధానం దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై అట్రాసిటి కేసులు బనాయిం చారంటూ వాపోయాడు.ఏదేమైనా సమస్యను పరిష్కరించాలని బాధితుడు కోరారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

వెంకటాచలంలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

పొదలకూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర దిగ్విజయం కావాలని మండల టిడిపి నాయకులు, తెలుగు యువత నాయకులు పేర్కొన్నారు. టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శివాలయం ,కామాక్షితాయి, రామలింగేశ్వర స్వామి ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నరసారెడ్డి కాలనీ లోని లక్ష్మీ మహిళా మండలి వద్ధాశ్రమంలోని వద్ధులకు అన్నదానం చేశారు. కేకు కట్ చేశారు. పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ నాయుడు మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు ,తెలుగు యువత మండల అధ్యక్షులు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు.

వెంకటాచలం: వెంకటాచలంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు జరిగాయి. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తొలుత కేక్ కట్ చేసి నారా లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సెయి ంట్ జూడ్స్ మానసిక వికలాం గుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అక్కడే ఉన్న చర్చిలో నారా లోకేష్ బాబు పేరిట, ఆయన చేపడు తున్న యువగళం పాదయాత్ర విజ యవంతం కావాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, నాయకులు రాధాకష్ణ నాయుడు, సతీష్ నాయుడు, రమేష్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, కోదండ నాయుడు, ధనుంజయ్ నాయుడు, ఖయ్యం ఖాన్, మండల మణి, చండి రమణయ్య, చక్రధర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కందుకూరు :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సంద ర్భంగా కందుకూరు టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం, ఇతర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో 120 మంది రోగులను పరామర్శించి పండు అందజేశారు. నియోజ కవర్గ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో ఇద్దరు పేదలకు ఉచితంగా తోపుడుబండ్లు పంపిణీ చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, లింగస ముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల్ రావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

కందుకూరులో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంఎల్‌ఎ దివి శివరాం, టిడిపి నాయకులు

ఇంటూరి రాజేష్ కార్యాలయంలో...

:టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు నెల్లూరు పార్లమెటరీపార్టీ ఉపాధ్యక్షులు రాజేష్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. పొడపాటి శ్రీను, మాదాల రవీంద్ర, బత్తిన వెంకటేశ్వర్లు, చుండూరి శ్రీకాంత్, మన్నం ప్రభాకర్, కావూరి సురేష్, కామని నాగేశ్వరరావు, గంగవరపు బ్రహ్మయ్య, కె. శివాజీ, పి. లక్ష్మీనరసింహం, రవి, తూపిలి రవి, కంచర్ల వెంకటేశ్వర్లు, కాకుమాను రవి, కుంచాల వెంకటేశ్వర్లు, పిన్నంరాజు ప్రభాకర్, బత్తిన ప్రసాద్, గనిపినేని నరసింహ, పిన్నంరాజు ప్రభాకర రావు, కె. వసంత, గంగ వరపు పద్మ, సునీత, రావి పద్మ పాల్గొన్నారు.

రాపూరు :మండలంలోని పెనుబర్తి గ్రామపంచాయతీలో యువ నాయకుడు ఐటి శాఖ మాజీ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను పెనుమర్తిగ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఖాజా మోదిన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తదుపరి కార్యక్రమం తర్వాత రక్తదాన శిబిరంలో భారీ సంఖ్యలో యువత రక్తదానం చేశారు.

కందుకూరులోని ఇంటూరి రాజేష్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

పొదలకూరులో...

విరాళాలు అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ కోసం ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి కృషి చేస్తున్నారు. అమ్మవారి పాదాల చెంత ఉంచి సువర్ణ యంత్రానికి భక్తులు తమవంతు బంగారాన్ని అమ్మవారికి విరాళంగా సమర్పిస్తున్నారు. కందుకూరు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ మురారి శెట్టి మోహన్ భార్య వెంకటరత్నం రూ.5716లు, కనిగిరికి చెందిన ఓలేటి మురళీకష్ణ భార్య వెంకట సుహాసిని రూ.5716లు, పీసీ పల్లికి చెందిన కందనూరు శ్రీకాంత్ భార్య విష్ణుప్రియ రూ.5716లు, నెల్లూరుకి చెందిన కాళంగి వెంకటేశ్వర్లు భార్య అంజలీదేవి రూ.5716 మొత్తంగారూ.22,864లు విరాళంగా ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సమక్షంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : పేదవారి కోసం నిర్వహిస్తున్న ఎన్నో కార్యక్రమాల్లో భాగంగా చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున పట్టణంలో సోమవారం ప్రతి ఇంట్లో దుస్తులు, పాతవి కొత్తవి వారికి సరిపోనివి, ఉపయోగపడనివి సేకరించి ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారికి అందిం చారు. సంస్థ నిర్వాహకులు అందరూ కలిసి ఆ దుస్తులను ఊరి బయట నివాసం ఉండే ప్రాంతాల్లో వద్ధులకు, పిల్లలకు బట్టల అవసరం ఉందో తెలుసుకొని వారికి అందించారు.భోజనాల ప్యాకెట్లు అందజేశారు. ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ పాల్గొన్నారు.

జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి -కందుకూరు : 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో రహదారి భద్రత మీద అవగాహనా సదస్సు జరిగింది. కందు కూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ కళాశాల విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వాహనమును నడుపు చున్న సమ యంలో అప్రమత్తతతో ఉండాలన్నారు. డ్రైవింగ్ చేస్తే మీరు మీ వాహనముతో పాటుగా ఎదుటి వాహన చోదకులు, పాదాచారులు క్షేమంగా ఉండాలన్నారు. తెలిపారు. ప్రిన్సిపాల్ కె. మస్తానయ్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

25న కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -కందుకూరు :వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెం సొసైటీ ఆధ్వర్యంలో కందుకూరు ఎఎంసి కార్యాలయంలో బుధవారం అనగా ఈ నెల 25న ఉదయం 9 గంటలకు మినుములు కొనుగోలు కేంద్రాన్ని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభిస్తారు. ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా తడిసిన మినుములు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో ఈ కేంద్రాని ప్రారంభిస్తున్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

గుడ్లూరు :నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం యువతకు ఆదర్శనీయమని భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరావాస్తు నాగసాయి సూరి పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరిం చుకుని మండల కేంద్రమైన గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కేంద్ర సమాచార ప్రచార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పోర్షన్ అభియాన్ స్వచ్ఛభారత్ కార్యక్రమాలకు సంబంధించి ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ మాధవి, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్, సామాజిక కార్యకర్త మాలకొండ రెడ్డి, సిడిపిఓ విజయ్‌కుమారి, హెచ్‌ఎం రామ్మోహన్ పాల్గొన్నారు.

గుడ్లూరులో...

పొదలకూరు : గాయత్రి విద్యా మందిర్‌లో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు నేతాజీ జీవిత చరిత్ర, వీరుల త్యాగఫలం గురించి విద్యార్థులకు వివరించారు.బోస్ జీవిత చరిత్ర కు సంబంధించి వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, మణి, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఘనంగా పూజలు

పొదలకూరు: పట్టణంలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో ఈ మహోత్స వాన్ని నిర్వహించారు. కీర్తిశేషులు ఆకులూరు నరసింహులు జ్ఞాపకార్థం కుమారులు మధు-నీరజ,హేమంత్ కుమార్-అనురాధ, రాజా సుబ్బారావు-సుజాత కుమారి, వారి కుమారులు సురేంద్ర బాబు,లక్ష్మీ నారాయణ, సాయికుమార్ ఆధ్వర్యంలో ఈ మహోత్సవం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ ఆదూరు.వెంకట సుబ్బయ్య, రాచపూటి. ధనుంజయ రావు, జొన్నలగడ్డ. బ్రహ్మయ్య, తన్నీరు.సురేష్, తన్నీరు.సాయి చందు,కామేష్, సతీష్ ఉన్నారు.

వాకాటి కుటుంబానికి మెట్టుకూరు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కలిగిరి
ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నివసముంటున్న వాకాటి వెంకటేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందగా ఆ కుటుంబానికి తన వంతుగా హౌసింగ్ ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి సోమవారం ఆర్థికసాయం అందజేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఉన్న చిరంజీవి రెడ్డి దగ్గరికి వాకాటి కుటుంబీకుల మహిళలు వచ్చి వెంకటేష్ కర్మకాండలు చేయడానికి కూడా డబ్బులు లేవని మహిళలు వాపోయారు. ప్రభుత్వం నుంచి వైఎస్ఆర్ బీమా వచ్చేటట్టు చూడాలని వారు మెట్టుకూరు విన్నవించారు. సంబంధిత అధికారులను పిలిపి వైఎస్ఆర్ బీమా వర్తించేటట్టు చూడాలని తెలిపారు. ఉండటానికి ఇల్లు లేని నిరుపేద కుటుంబం అయిన వాకాటి వెంకటేష్ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు వర్తించేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కోశాధికారి, ఎంపిటిసి దేవిరెడ్డి హరిచంద్రారెడ్డి, సర్పంచులు నోటి మల్లికార్జున రెడ్డి, ఎం.సుబ్బానాయుడు, డి.వెంకటసుబ్బయ్య, మాలేపాటి వెంకటేశ్వర్లు, ఎల్లరా సతీష్, పాపన అంకిరెడ్డి, వి.కొండారెడ్డి పాల్గొన్నారు.

35వ వార్డులో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కావలి : 35వ వార్డు వైకుంఠ పురంలో సోమవారం టిడిపి కావలి నియోజక వర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా 'ఇంటింటికి టిడిపి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచే క్రమంలో అక్కడ నివాసం ఉంటున్న వారితో మాట్లాడి వారి అవస్థలను విన్నారు. జగన్ ప్రభుత్వానికి పరాకాష్టగా ఈ వార్డులో దోమలు, పందుల బెడద ఎక్కువ స్థాయిలో ఉందని, వైసిపి అధికారంలోకి వచ్చాక పెరిగిన నిత్యావసర ధరలు, గ్యాస్, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు అన్నింటిపై చర్చించి తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలు ఎలా ఉన్నారో ఇప్పుడు ఎన్ని చిత్రహింసలు భరిస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. త్వరలో టిడిపి అధికారంలోకి రాబోతుందని, ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మన్నవ రవిచంద్ర, పోతుగంటి అలేఖ్య, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబూరావు, కుందుర్తి కిరణ్‌కుమార్, జంపాని వంశీ, తుళ్లూరు శ్రీనివాసులు, మనోహర్, మంచాల ప్రసాద్, పోతుగంటి శ్రీకాంత్, మక్కిన హరిబాబు, వేటూరి శివ, మల్లి రమణయ్య, దార్ల శివకుమార్, బండ్ల తిరుపతి, ఖాదర్ బాషా, నగూర్ షరీఫ్, నారాయణ, బడుగు శీను, పత్రి వెంగళరాయుడు, నాయకులు కార్యకర్తలున్నారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయానికి సమీపంలో ఉన్న సాయిబాబా మందిరానికి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరానికి పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలకు వెళ్లి, విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంచిపెట్టారు. అనంతరం ఏరియా ఆసుపత్రికి పార్టీ శ్రేణులు చేరుకొని, రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. మహిళా నాయకులు పోతుగంటి అలేఖ్య, గుంటుపల్లి శ్రీదేవిచౌదరి, ద్రోణదుల వాసంతి, నాయకులు మన్నవ రవిచంద్ర, ఏగూరి చంద్రశేఖర్, బొట్ల గుంట శ్రీహరినాయుడు, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతిబాబు రావు, పోతుగంటి శ్రీకాంత్, ఎ.సూర్యప్రకాష్‌రావు, గోసు రవి, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ ఆములూరు పంచాయతీ పరిధి గొల్లపాలెం గ్రామంలో సోమవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మాజీ జెడ్‌పిటిసి బీద.గిరిధర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవం నిర్వహించారు. చైల్డ్ ఆశ్రమంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం పార్టీ నేతలు ఏర్పాటు చేశారు. బండి శ్రీనివాసులురెడ్డి, బుల్లా కృష్ణారెడ్డి, రామిశెట్టి కృష్ణచైతన్య, అరగల రమణయ్య, కావలి జగన్మోహన్ రావు తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని నరసాపురం గ్రామంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి విచ్చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు బట్టేపాటి సురేష్ నాయుడు, బిసిసెల్ కార్యదర్శి బొద్దుకూరు సుధాకర్, ఈదురు చెన్నయ్య, బోయపాటి శ్రీను, లెనిన్, మల్లికార్జున్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు వెంకటయ్యతో కేక్ కట్ చేశారు. తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి ఎ.రఘురామయ్య, ఆలూరి శ్రీనివాసులు, దేవమ్మ చెరువు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

22ఎ ను వెంటనే ఎత్తేయాలి : సిపిఎం

ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కావలి
పట్టణం వెంగళరావునగర్ ఇళ్ల స్థలాలపై విధించిన 22ఎ ను ఎత్తి వేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం కావలి ఆర్‌డిఒ శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలోని వెంగళరావునగర్ ఏర్పడి సుమారు 52 సంవత్సరాలు అయిందన్నారు. 1970వ సంవత్సరంలో సర్వేనెంబర్ 2048/బిలో ఉన్న 300 ఎకరాలు ఫారెస్ట్ భూమిని జిఒ నెంబర్ ఎం.ఎస్.2204 ద్వారా డిఫారెస్ట్ గా మార్చి, అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా మరి కొంత మంది రిటైర్డ్ ఉద్యోగులు మున్సిపల్ చలానాతో అప్పటి మార్కెట్ వాల్యూని బట్టి డబ్బులు చెల్లించి, ఇళ్లస్థలాలు పొందారన్నారు. ఇల్లు కట్టుకునేందుకు బ్యాంకులు, ఎల్ఐసిల ద్వారా రుణాలు పొంది, ఇల్లు నిర్మించుకున్నారని తెలిపారు. మున్సిపాలిటీకి కట్టాల్సిన అన్ని పన్నులు చట్టబద్ధంగా చెల్లించి ఉన్నారన్నారు. రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయన్నారు. 2017 వసంవత్సరం నుండి ఈ స్థలాలకు రిజిస్ట్రేషన్‌లను ఆపేశారన్నారు. కారణాలు ఏమిటని తెలుసుకోగా 2048/బిలో ఉన్న ఇళ్ల స్థలాలు డైగ్లాట్‌లో ఫారెస్ట్ భూమిగా చూపిస్తున్నందున రిజిస్ట్రేషన్లు ఆపి వేశామని అధికారులు చెబుతున్నారన్నారు. రిజిస్ట్రేషన్ జరగకుండా 22ఎలో చేర్చినట్లు, 52 సంవత్సరాల తర్వాత ఫారెస్ట్ భూమిగా చూపించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఇప్పుడు అధికారులు చేసిన తప్పిదాలకు ఇప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇది చాలా అన్యాయమన్నారు. ఈ సర్వే నెంబర్లో ఉన్న 300 ఎకరాల భూమిలో ఉన్న ఇళ్లను ఏరియాల వారీగా విభజించి ఏరియాకు ఒక సర్వేనెంబర్‌గా చూపి సుమారు 25 డివిజన్లుగా మార్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ విషయంపై జోక్యం చేసుకొని వెంగళరావు నగర్ ఇళ్ల స్థలాలపై ఉన్న 22ఎ ను వెంటనే ఎత్తి వేయాలని కోరారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రజాఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు జి.మధుసూదన్‌రావు, నాయకులు బి.కృష్ణయ్య, ఎస్‌కె. మస్తాన్, పి.సుబ్రహ్మణ్యం, కే.చెన్నయ్య, తదితరులున్నారు.

సంక్షేమ పథకాలను అమలు చేయాలి

ర్యాలీ ప్రారంభిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-బిట్రగుంట
కార్మికుల కోసం చేసిన సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయాలని జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు ఎస్.కె.చాన్ బాషా పేర్కొన్నారు. సోమవారం మండల సిఐటియు కార్యదర్శి వల్ల నరహరి ఆధ్వర్యంలో మండల సిపిఎం కార్యాలయం నుండి బోగోలు బజారు సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు మండల సిఐటియు భవన నిర్మాణ కార్మికులు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని తహశీల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎస్.కె.చాన్‌బాషా పాల్గొని ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ నిధులను వారికే ఖర్చు పెట్టాలని, భవన నిర్మాణ సంక్షేమ నిధి రూ.1800 కోట్లు భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు పెట్టాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలను అందించాలని తెలిపారు. 59 సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.6వేల పెన్షన్ అందించాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో 10 సంవత్సరాలకు పైన సభ్యత్వం నమోదు చేసిన వారికి రూ.10వేలు పెన్షన్ అందించాలన్నారు. కేరళ రాష్ట్రంలో మాదిరిగా 17 నిత్యావసర వస్తువులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వమే అందించాలని తెలిపారు. పెరిగిన ధరలను సామాన్య మానవులకు అందుబాటులో ఉండేలా ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మికుల కోసం కేటాయించిన నిధిని వారికే ఖర్చు పెట్టేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, భవన నిర్మాణ కార్మికుల సంఘం సెక్రటరీ ఎ.గోపాల్, సిఐటియు నాయకులు ఎస్‌కే బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక నాయకులు తుమ్మల సీనయ్య, ఎ.బ్రహ్మయ్య, ఆరి, ఎస్.కె.అన్వర్‌బాషా, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో జిసిడిఒ మమత తనిఖీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్, (జిసిడిఒ) టి.మమత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని, స్టోర్ రూమ్, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయునులతో మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్, విద్యార్థినిలపై రాబోవు రెండు నెలలు ప్రత్యేక శ్రద్ధ వహించి నూరు శాతం మార్కులు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. అలాగే నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 జయంతి వేడుకలలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ, ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

సిఎంను కలిసిన మేకపాటి

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కలవడం వారికి చెంపపెట్టుగా మారిందని శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిని ఎంఎల్ఎ మేకపాటి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పూల బుక్కేను అందజేశారన్నారు. ఇటీవల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతపై కొంతమంది పని కట్టుకొని చేస్తున్న కుట్రలపై నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి కలిశారని సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారన్నారు. ఎందరు ఎన్ని కుట్రలు పండిన జరిగే ఎన్నికలలో వైసిపి తరపున నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అని ధీమా వ్యక్తం చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-మర్రిపాడు
అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కంపసముద్రం గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. దేశ ప్రజలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టే సంక్షేమ పథకాలపై ఆసక్తిగా గమనిస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. సచివాలయాల ఏర్పాటు వల్ల వలంటీర్ వ్యవస్థ వచ్చిందని, వాలంటీర్లు తమ పరిధిలోని 50 కుటుంబాలకు నిరంతరం మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రతి అర్జీపై లబ్ధిదారులను ప్రత్యేకంగా పిలిపించి మాట్లాడి ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలన్నారు. అధికంగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని, రెవెన్యూ సమస్యలన్నింటిని సత్వరమే పరిష్కరించాలని తహశీల్దార్‌కు సూచించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వారి పనులను పరిష్కరించాలన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్ పనుల్లో భాగంగా కంపసముద్రం వద్ద రిజర్వాయర్ నిర్మిస్తున్నామని, రిజర్వాయర్ పూర్తయిన తరువాత ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా మారుతుందన్నారు. ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, నాయకులు రాజారెడ్డి, సర్పంచ్ వెంగయ్య, అశోక్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండలాధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత 'ఎపి'కి కృషి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
మత్తు పదార్థాల రహిత ఆంధ్రప్రదేశ్‌గా యువత అడుగులు వేయాలని ఎస్ఐబి సిఐ ఎం.బాలకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ఆదెమ్మాసత్రం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. చూడు స్నేహాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మంచి మార్గంలో నడవాలని, అత్యవసర సమయాల్లో 14500కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మస్తాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులతో ఎంపిడిఒ రివ్యూ మీటింగ్

ప్రజాశక్తి-వరికుంటపాడు
మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండలానికి సంబంధించిన సచివాలయాల పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ మీటింగ్‌ను సోమవారం ఎంపిడిఒ విజయభాస్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సచివాలయాల పనితీరును ప్రజలకు అందుతున్న సేవలను పంచాయతీ సెక్రటరీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలని సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రతిఒక్కరూ బయోమెట్రిక్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును ప్రభుత్వమే నిర్వహించాలి

నిరసన చేపడుతున్న ఎఐటియుసి నాయకులు

ప్రజాశక్తి-కావలి : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కావలి ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పోర్తి నాగరాజు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని, దీనిని ప్రయివేటీకరించడం దారుణమన్నారు. ప్రభుత్వ రంగసంస్థలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతున్నారని తెలిపారు. ఎంతోమంది బలిదానాలతో సాధించుకున్న ఈ పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లో ప్రయివేటీకరించ రాదన్నారు. జనవరి 27వ తేదీన విశాఖలో జరిగే కార్మిక మహాగర్జనకు మద్దతుగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. జిల్లాలోని దామోదర సంజీవయ్య థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును కూడా ప్రభుత్వ రంగంలోనే కొసాగించాలన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు గుంజి కిషోర్, ఆదినారాయణ, మల్లె అంకయ్య, వై.రవి, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-బిట్రగుంట
మండలంలోని తాళ్లూరు గ్రామంలో 83వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొని గడపగడపకు తిరిగి మూడు సంవత్సరాల పాలనలో సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను గ్రామస్తులు అడిగి తెలుసుకొని అధికారులతో చర్చించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంక్షేమ పథకాలు అందనివారు గ్రామ సచివాలయ వాలంటరీలకు తెలియజేయాలని గ్రామస్తులకు సూచించమని తెలిపారు. కార్యక్రమంలో తాళ్లూరు సర్పంచ్, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ గోవిందరాజులు, ఎస్ఐ చిన్న బలరామయ్య, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, ఎంపిటిసి ఏకే సుందర్ రాజ్, జెపి గూడూరు సర్పంచ్ బండ్ల సురేష్‌గౌడ్, సీనియర్ నాయకులు పెంచలయ్య, నాయకులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి
గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 26న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొనాలన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ మహాత్మా గాంధీ సిబ్బంది, వైఎస్ఆర్ క్రాంతి పథకం పొదుపు సిబ్బంది, ఎంపిపి, జెడ్‌పిటిసి, జెడ్‌పి కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

పడుగుపాడులో ఎంఎల్ఎ నల్లపరెడ్డి పర్యటన

ప్రజాశక్తి-కోవూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం పడుగుపాడు గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి సిఎం పెద్దపీట

- నెట్‌బాల్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
గ్రామీణ ప్రాంత క్రీడాకారులను మరింత ప్రోత్సహించి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి క్రీడాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి అండర్-14, అండర్-17 నెట్ బాల్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత క్రీడాకారులను, పిడిలను పరిచయం చేసుకుని వారందరికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యకు ఎంత పెద్ద పీట వేస్తున్నారో క్రీడలను, క్రీడాకారులను అదేవిధంగా ప్రోత్సహిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఈ ప్రోత్సాహంతో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు అత్యుత్తమంగా రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామని తెలిపారు. కేత వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి క్రీడలు మన ఆత్మకూరు ప్రాంతానికి రావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. కమిషనర్ ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తద్వారా జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందని విద్యార్థి దశ నుండి క్రీడలలో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా నెట్‌బాల్ పోటీలలో విజేతలుగా నిలిచిన అండర్-14 బాలికలు విభాగంలో ప్రథమ బహుమతి వైఎస్ఆర్ కడప జిల్లా, రెండవ బహుమతి అనంతపురం, అండర్-17 బాలికలు ప్రథమ బహుమతి అనంతపురం, రెండవ బహుమతి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, అండర్ -14 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి విశాఖపట్నం, ద్వితీయ బహుమతి వైఎస్ఆర్ కడప జిల్లా, అండర్-17 ప్రథమ బహుమతి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ద్వితీయ బహుమతి పశ్చిమ గోదావరి జిల్లా జట్లు గెలుపొందగా వారికి బహుమతులను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, వార్డ్ కౌన్సిలర్ సురా భాస్కర్‌రెడ్డి, క్రీడల పరిశీలకులు మహబూబ్ బాషా, షాప్ డైరెక్టర్ కాలవ నరసింహులు డాక్టర్ ప్రణీత్, పీడీలు ప్రభాకర్ రెడ్డి, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఆర్‌ఒ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని శెట్టిసముద్రం గ్రామంలో వైసిపి నాయకులు దొరసాల సూర్యప్రకాష్‌రెడ్డి రూ.3లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్‌ఒ ప్లాంట్‌ను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు వేసవిలో మంచి నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుండగా సమస్యను గుర్తించి తమస్వంత నిధులు వెచ్చించి ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దీనితో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, ఎంపిటిసి అబ్దుల్లా, నాయకులు ప్రతాప్ రెడ్డి, నాగరాజారెడ్డి, మోహనరెడ్డి, ఎంపిటిసిలు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పాదయాత్రను అడ్డుకోవడం అసాధ్యం

మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

ప్రజాశక్తి-ఉదయగిరి
'యువగళం'తో 27వ తేదీ నుంచి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే పాదయాత్రను ఆపడం ప్రభుత్వానికి అసాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్ విమర్శించారు. సోమవారం బస్టాండ్ సెంటర్‌లో మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న ఆధ్వర్యంలో చేపట్టిన నారా లోకేష్ జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ నాయకులు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడం కోసం 27వ తేదీ నుండి యువగళం పేరిట 400 రోజులు, 4000 కిలోమీటర్ల పాదయాత్రను కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు నారా లోకేష్ చేయబోతున్న పాదయాత్రను ఆపేందుకు జిఒ నెంబర్ ఒకటిని తీసుకురావడం విడ్డూరంగా ఉందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు ఈ విధంగా వ్యవహరించి ఉంటే రాజశేఖర్ రెడ్డి, తెలంగాణలో సోదరి షర్మిల, ఆంధ్రాలో జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలు చేసి ఉండేవారా అని గుర్తు చేశారు. అదేవిధంగా రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్నారని అయన పాదయాత్రకు ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా ఇటువంటి నిబంధనలు పెట్టిందా అని ప్రశ్నించారు. చేపడుతున్న పాదయాత్రను చూసి జగన్‌మోహన్ రెడ్డి ఏ విధంగా భయపడుతున్నారో అర్థమవుతుందన్నారు. ఈ సందర్భంగా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన నిండు నూరేళ్ల, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంకాక్షిస్తున్నట్లు తెలిపారు. ముందుగా దుత్తలూరు మండలంలో టిడిపి కార్యాలయంలో నాయకులు ఏర్పాటు చేసిన భారీ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రియాజ్, సీనియర్ నాయకులు ఓబుల్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు బొజ్జ నరసింహులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శివకృష్ణ, మా బాషా, బిసి నాయకులు నరసింహ రాజు, దుత్తలూరు మాజీ ఎంపిపి రవీంద్ర, నాగిరెడ్డి, రవీంద్రబాబు, ప్రసాద్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల సూచనలతో పలు చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ శివశంకరరావు తెలిపారు. ప్రమాదల నివారణలో భాగంగా అర్ధరాత్రి 1.30 గంటల నుంచి 3 గంటల మధ్యలో జాతీయ రహదారిపై వాహనాలను నిలిపి ఆ డ్రైవర్లకు ఫేస్ వాషింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అతి నిద్ర తప్పించేందుకు డ్రైవర్లు ముఖం కడుక్కొని తిరిగి వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్టు శివశంకరరావు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రూ.10వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-సీతారామపురం
మండలంలోని గుండుపల్లి గ్రామానికి చెందిన మామిడి పౌల్ రాజు (45)అనే వ్యక్తి అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. తక్షణ సాయం రూ.10 వేలను మృతుడి భార్య మామిడి సుజాతకు పంచాయతీ కార్యదర్శి షేక్.ఖాదర్ పాషా, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాసులు అందజేశారు. వీలైనంత త్వరగా మిగిలిన భరోసా నగదును వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-కావలి
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కావలి, ఎల్డర్స్ క్లబ్, కళ గోళమ్మపేటలోని 8వ వార్డు మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు దేశభక్తి గీతాలపోటీ, జాతీయ నాయకుల - ఎగురుతున్న జాతీయజెండా చిత్రలేఖన పోటీలు నేతాజీ జయంతి రోజున నిర్వహించారు. పాటలపోటీకి 15 మంది విద్యార్థులు - చిత్ర లేఖన పోటీకి 45 మంది విద్యార్థులు పోటీపడ్డారు. కావలి ఘంటశాల, రామచంద్రరావు, ఎల్డర్స్ క్లబ్ కార్యవర్గ సభ్యురాలు ఎస్.విద్యావతి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి.బాలకొండయ్య, ఉపాధ్యక్షులు గోపీకృష్ణ, సి.శారద, సెక్రటరీ సుమతీలత, జాయింట్ సెక్రటరీ పార్వతీశంకర్, పోటీలను పర్యవేక్షించారు.

పలుచోట్ల నేతాజీ జయంతి

ప్రజాశక్తి-కావలి : కావలి గుండె మడుగుల దేవదానం మెమోరియల్ హిస్పిటల్‌లో డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం స్వాతంత్ర్య సమరయోధులు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అయన చిత్ర పటానికి పుష్పమాలను సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్‌నాయుడు, ఆయన కుమారులు సాయిహర్షవర్ధన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, షేక్ మస్తాన్ మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ వినయ్ వినోద్ బాబు, సాయివర్ధన్, షేక్ మస్తాన్, షేక్ ఖాదర్‌బాషా, పి.ఆర్.ఒ.ఆనంద్, ఉదయకుమార్, మాలతి, సంధ్య, కృష్ణవేణి, రమణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : నేటి తరం యువతకు భారత స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మార్గదర్శకుడని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు పేర్కొన్నారు. సోమవారం డిబిఎస్ కళాశాలలో నేతాజీ 126వ జయంతిని ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి ఆయనతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ టి వి రావులు పూలమాలలు వేశారు. ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధీర్‌నాయుడు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన జాతీయవాద నాయకుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు.మనకు స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయులను స్మరించుకోవడం ప్రజల కర్తవ్యం అన్నారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి జి.రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సంగం : శాఖ గ్రంథాలయంలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. తొలుత నేతాజీ చిత్రపటానికి ఓలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర గురించి గణిత ఉపాధ్యాయులు వేలూరు మాల్యాద్రి వివరించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ రవీంద్రనాథ్ రెడ్డి ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాల్యాద్రి, గ్రామ పెద్దలకు పాఠకులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : పట్టణంలోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గార్లపాటి సురేష్‌బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ చేసిన పోరాట విధానం గురించి పిల్లలకు వివరించారు. నేతాజీ దేశం కోసం సర్వసం త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. బ్రిటీష్ నిరంకుశ ప్రభుత్వంపై తనదైన శైలిలో ఎదురు తిరిగే ధీరుడు బోస్ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో పిల్లలు కూడా బోస్ జీవితం గురించి ఉపన్యసించారు. కార్యక్రమంలో హెచ్ఎం షరీఫ్ ఇన్‌ఛార్జి బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నెల్లూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

E.P.No.205 of 2018

O.S.No.428 of 2016

కె. సునీత - D.Hr/Plaintiff

Vs

ఎ. రాజేశ్వరి - JDr/Defendant

రూల్ 54 నోటీసు

To,
JDr:- **ఎ.రాజేశ్వరి,** W/o **కుమార్,** R/o వల్లూరు గ్రామం, ముత్తుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

పై నెంబరు కేసులో D.Hr/ వాది మీ మీద E.P. దాఖలు చేసియున్నారు. సదరు E.P. లో మీకు రూల్54 అటాచ్‌మెంట్ నోటీసు నిమిత్తం **తే27-01-2023** దికి వాయిదా అయివున్నది. కావున ఆ రోజు **ఉదయం గం॥ 10-30 ని॥లకు** మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

యస్. శ్రీనివాసమూర్తి, బి.ఎ., బి.ఎల్.,
D.Hr తరపు అడ్వకేట్
నెల్లూరు.

మహారాజశ్రీ నెల్లూరు 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు

A.S.No.133 of 2019

మాగుంట సత్యనారాయణ రెడ్డి - Appellant

Vs

1) కాకాణి కీర్తి & Another - Respondents

నోటీసు

To,
R1. **కాకాణి కీర్తి,** W/o **పుట్టంరెడ్డి ప్రశాంత్,** R/o పెరుంగుడి, మహాబలిపురం రోడ్డు, చెన్నై - 600096.

పై నెంబరు కేసు అప్పీలెంట్ మీ మీద దాఖలు చేసియున్నారు. సదరు కేసు మీ నోటీసు నిమిత్తం **తే31-01-2023 దికి** వాయిదా అయివున్నది. కావున ఆ రోజు **ఉదయం గం॥ 10-30 ని॥లకు** మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

యస్. శ్రీనివాసమూర్తి, బి.ఎ., బి.ఎల్.,
అప్పిలెంట్ తరపు అడ్వకేట్
నెల్లూరు.

గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

G.O.P.No : 38/2022

In the matter of Shaik AFSANA and Shaik SAHIR Minors Daughter and Son of Shaik Shabnam, Podalakur Village and Mandal, SPSR Nellore Dt.

...Petitioner

Vs

NIL. ...Respondent

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరులోని మైనర్స్ అయిన షేక్ అఫ్సాన మరియు షేక్ సాహిర్‌లకు వారి తండ్రి గారి ద్వారా సంక్రమించిన షెడ్యూలు దాఖల ఆస్తిని అమ్మేందుకు కోర్టు వారి పరిమిషన్ కోరుచున్నందున ఇందు విషయమై ఎవరికైన ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల తేది 07-02-2023న పై కోర్టు ఎదుట ఉదయం 10.30 గం॥లకు హాజరై తెలుపుకోవలసినది.

షెడ్యూలు

ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రి॥పి, పొదలకూరు స॥కి, పొదలకూరు మండలం, తోటేరు గ్రామం, మెట్ట సర్వే నెం.339/సి, పూర్తి విస్తీర్ణం ఎసి.12-16లో లే-అవుట్ విస్తీర్ణం ఎసి.2-00లో ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.196, 33 1/3 అంకణములు ఖాళీ స్థలమునకు హద్దులు :-
తూర్పు: లే-అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్‌నెం.195, పడమర: ప్లాట్ నెం.185, ఉత్తరం : ప్లాట్ నెం.197.

టి.రఘురామిరెడ్డి
పిటిషనరు తరపు న్యాయవాది,
గూడూరు.